తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం · సూర్యాపేట · యాద్రాద్రి భువనగిరి
మంగళవారం 16 జూన్ 2026 | పేజీలు : 8
Follow :

### 8 యేండ్ల క్రితం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

# నోచుకోని లబ్ధిదారులు



నూతనకల్ జూన్15(జనంసాక్షి)

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామపంచాయతీ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన 32 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి పూర్తి చేయగా ఇప్పటివరకు లబ్ధిదారులను ఎంపిక చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుంది సోమవారం గ్రామంలో ఉన్న ఎస్సీ ఎస్టీ నిరుపేద కుటుంబాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గరికి వెళ్లి తాళాలు తీసి ఆందోళన వ్యక్తం చేశారు తక్షణమే పేదలను గుర్తించి ఇండ్ల పట్టాల మంజూరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు విషయము తెలుసుకున్న ఉన్నతాధికారులు అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న గ్రామస్తులతో మాట్లాడి పక్షం రోజులలో ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని తహసిల్దార్ పి శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత వారికి తెలిపారు అధికారుల చెప్పిన మాటతో గ్రామస్తులు సుముకత వ్యక్తం చేశారు అధికారులు అన్ని ఇండ్లకు కొత్త తాళాలు తెప్పించి వేశారు ఈ కార్యక్రమంలో సీఐ నాగేశ్వరరావు, ఎస్సై రావుల నాగరాజు, ఆర్ఐ హాసన్ అలీ, జిపిఓ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి గంగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాయిగిరి చెరువు నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి

- చేపలు మృతి.. మత్స్యకారులకు భారీ నష్టం
- ప్రజావాణిలో ఆర్డీఓ కి మత్స్య సంఘం వినతి



**భువనగిరి, జూన్ 15 (జనం సాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం రాయిగిరి పెద్దచెరువులోకి ఫార్చ్యూన్ బయోటెక్ పరిశ్రమ నుంచి వ్యర్థజలాలు, రసాయనాలు చేరుతున్నందున నీరు తీవ్రంగా కలుషితమై చేపలు, ఇతర జలా చరాలు మృత్యువాత పడుతున్నాయని బస్వాపురం మత్స్యపారిశ్రామిక సహకార సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఆర్డీఓ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.రాయిగిరి?యాదాద్రి ప్రధాన రహదారి పక్కన ఉన్న పెద్దచెరువు స్థానిక ప్రజలతో పాటు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించే ముఖ్యమైన మంచినీటి వనరుగా ఉందని తెలిపారు.దీంతో చెరువుపై ఆధారపడి జీవిస్తున్న మిగతా 4లో

## నత్తనడకన అన్నపురెడ్డిపల్లి ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణం

- దుమ్ము, ధూళితో ప్రజల అవస్థలు - ప్రమాదాల ముప్పు
- బిల్లులు రాక పనులు నిలిపివేశామంటున్న కాంట్రాక్టర్



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 15 (జనంసాక్షి)**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 13 మీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న రహదారి పనుల్లో భాగంగా కంకర వేసిన తర్వాత నెలలు గడుస్తున్నా పనులు ముందుకు సాగకపోవడంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.అసంపూర్తిగా వదిలేసిన రహదారిపై వాహనాలు రాకపోకలు సాగించడంతో భారీగా దుమ్ము, ధూళి ఎగసిపడుతోంది. దీంతో వాహనదారులు, వ్యాపారులు, స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించనంతగా దుమ్ము వ్యాపిస్తుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దుమ్ము కాలుష్యం కారణంగా చిన్నారులు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలతో బాధపడే వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. రహదారి పక్కన ఉన్న దుకాణదారులు కూడా వ్యాపారాలు దెబ్బతింటున్నాయని వాపోతున్నారు.ఈ విషయమై సంబంధిత కాంట్రాక్టర్‌ను వివరణ కోరగా, తమకు బిల్లులు విడుదల కాకపోవడంతో పనులను కొనసాగించలేక పోతున్నామని, అందువల్లే నిర్మాణ పనులు నిలిపివేసినట్లు తెలిపారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులను పూర్తి చేయడంతో పాటు తాత్కాలికంగా నీరు చల్లించడం వంటి చర్యలు చేపట్టి దుమ్ము నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు. రహదారి నిర్మాణంలో జాప్యం కొనసాగితే ప్రజా ఆందోళనలు మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు.





## సింగరేణిలో సమ్మె సైరన్

### జూన్ 22 స్తంభించనున్న గనులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 15(జనంసాక్షి):**
కొత్తగూడెం పీవికే-5 గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఎఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య మాట్లాడుతూ.. సింగరేణి పరిస్థితి దయనీయంగా, మేడి చందంగా ఉందన్నారు. మాన్ పవర్ ఎక్కువగా ఉంది సర్ ప్లస్ కార్మికులు ఉన్నారని మేనేజ్మెంట్ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. సింగరేణి లో 43,000 మంది పని చేస్తున్నారని, అధికారులు 2500 మంది ఉండగా, కాంట్రాక్ట్ కార్మికులు 31 వేల మంది ఉన్నట్లు తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల సహనాన్ని యాజమాన్యం బలహీనతగా భావించవద్దని, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం వల్ల కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు.

### ఎన్నికలప్పుడే రాజకీయాలు..

# అభివృద్ధే నా ఎజెండా: ఎమ్మెల్యే పాయం





**పినపాక, జూన్ 15(జనంసాక్షి):**
ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉంటాయని, ఆ తర్వాత ప్రజల అభివృద్ధి, సంక్షేమమే తన ఎజెండా అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డు జీవిఆర్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో 30 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 23 మందికి రూ.10 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో జెండాలు చూడొద్దని, అర్హతే ప్రామాణికమని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పక్షపాతం, డబ్బుల వసూళ్లు జరిగితే సొంత పార్టీ వారినైనా ఉపేక్షించబోనని హెచ్చరించారు. లబ్ధిదారులకు అన్యాయం జరిగితే నేరుగా తనను కలిసి ఫిర్యాదు చేయాలని సూచించారు. చింతలబయ్యారం శైవక్షేత్రంలో గోదావరి పుష్కరాల కోసం పుష్కర ఘాట్, వ్యవసాయ భూముల కోసం లిఫ్ట్ ఏర్పాటుకు అనుమతులు కోరామని ఎమ్మెల్యే తెలిపారు.

**సీతంపేటలో రూ.16 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన**

సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఎస్సీ, బీసీ కాలనీల్లో రూ.16 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పాయం శంకుస్థాపన చేశారు. అలాగే రూ.2.5 లక్షలతో పునర్నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో సంకీర్త్, ఎంపీవో శ్రీనివాసరావు, వివిధ శాఖల



## కృష్ణసాగర్ పంచాయతీలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : ఎంపీవో రామకృష్ణ

**బూర్గంపహాడ్ జూన్ 15 (జనంసాక్షి)**
బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీలో ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపీవో రామకృష్ణ అన్నారు. సోమవారం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన పంచాయతీ పనుల రికార్డులను పరిశీలించారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పంచాయతీ అభివృద్ధికి అవసరమైన వివరాలు సర్పంచ్ తాటి వాణి, ఉపసర్పంచ్ భూక్యా మోహన్ రావు లను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందని, కార్యదర్శులు పంచాయతీలో వీధిలైట్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం తదితర వాటిపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్లు ఎంపీవోను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగిరెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి
### టీయూసీఐ పాలేరు డివిజన్ అధ్యక్షుడు గోసు పుల్లయ్య

**ఖమ్మం రూరల్,జూన్ 15 (జనంసాక్షి):**
గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను వెంటనే అమలు చేసి, జీవో నెం.6 ప్రకారం 14 వేల నుంచి 18 వేల రూపాయల వేతనాలు చెల్లించాలని,జీవో నెం.60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) పాలేరు డివిజన్ అధ్యక్షుడు గోసు పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం రూరల్ మండల ఆర్ఐ క్రాంతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోసు పుల్లయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలోని 12,732 గ్రామ పంచాయతీల్లో సుమారు 54,200 మంది ఆన్లైన్లో నమోదైన కార్మికులతో పాటు మరో 6,000 మంది నమోదు కాని కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్త కనీస వేతనాలను ప్రకటించిన నేపథ్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు కూడా వాటిని వర్తింపజేసి, పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలని అన్నారు. తక్కువ జీతాలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుడు పల్లెబోయిన రాజు, టీయూసీఐ నాయకులు గుడిచుట్టు మాధవరావు, శీలం లెనిన్, మహంకాళి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

**భద్రాచలం జూన్ 15 (జనంసాక్షి)**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో స్వామి వారు సోమవారం ముత్తంగి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు.

## భూ వివాదంలో వ్యక్తి హత్య



**చింతపల్లి, జూన్ 15(జనంసాక్షి)**
చింతపల్లి మండలంలో భూ సరిహద్దుల వివాదం ఒకరి ప్రాణాలను బలిగొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రోటిగడ్డ తండాకు చెందిన నేనావత్ రవీందర్ (40) మరియు పాలెం తండా పరిధిలోని చౌలా తండాకు చెందిన ఇస్లావత్ రవి (38), ఇస్లావత్ రాజేందర్ (35) సోదరులు పొరుగు భూయజమానులు.ఆదివారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో తక్కెళ్లపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న తమ రెండు ఎకరాల భూముల సరిహద్దులను నిర్ణయించే క్రమంలో వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ వాగ్వాదం ఘర్షణకు దారితీయగా, నిందితులు రవీందర్పై రాయితో తలపై దాడి చేసినట్లు సమాచారం. దీంతో ఆయన తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. గాయపడిన రవీందర్ను కుటుంబ సభ్యులు ముందుగా మాల్ ఆసుపత్రికి, అనంతరం హైదరాబాద్లోని మహోనియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి సుమారు 8.30 గంటలకు మృతి చెందినట్లు ఆసుపత్రి వాళ్ళు పోలీసులకు సమాచారం అందించారు.మృతుడి బంధువు నేనావత్ చైతన్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

## నకిలీ నాసిరక విత్తనాల పంపిణీని అరికట్టాలి

**ఖమ్మం రూరల్, జూన్ 15:(జనంసాక్షి)**
ఖరీఫ్ సీజన్ మొదలవుతున్నందున రైతులకు పంపిణీ చేసే విత్తనాలు నాసిరకం,నకిలీ విత్తనాల బెడదను అధికారులు అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం రూరల్ మండల అధ్యక్ష,కార్యదర్శులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, తోట పెద్ద వెంకటరెడ్డి అన్నారు.తెలంగాణ రైతు సంఘం ఖమ్మం రూరల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఖమ్మం రూరల్ డిప్యూటీ తాసిల్దార్ సంపత్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు ప్రభుత్వం 50% సబ్సిడీతో పంపిణీ చేసే పచ్చిరొట్ట,మొక్కజొన్న, ప్యాడీ తదితర విత్తనాలు మేలురకం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన రైతులకు నాసిరకం,నకిలీ విత్తనాలు పంపిణీ జరిగే అవకాశం ఉందని గతంలో ఇలా జరిగిందని కావున అధికారులు ముందే పసిగట్టాలని విజ్ఞప్తి చేశారు.గతంలో రైతులకు నాసిరకం,నకిలీ విత్తనాలు పంపిణీ చేయటం వలన రైతులు ఎంతో నష్టపోయారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా రైతులకు ఎరువులు,



పురుగు మందు నాణ్యమైనవి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. మొక్కజొన్న మార్క్ ఫెడ్ ద్వారా అమ్మి సుమారు 45 రోజులు అవుతున్న ఇంకా రైతుల ఖాతాల్లో డబ్బులు జమకాలేదని అధికారులు చొరవ చేసి రైతుల ఎకౌంట్లో నగదు జమ అయ్యేలా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,వడ్లమూడి నాగేశ్వరరావు, నందిగామ కృష్ణ,ధనియాకుల రామయ్య,కొండం కరుణాకర్,చెరుకూరి రామకృష్ణ,దండగల రాంబాబు తదితరులు ఉన్నారు.

## హై టెన్షన్ వైర్లు తొలగించాలని వినతి

**అడ్డగూడూర్/జూన్ 15(జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మానాయికుంట గ్రామం మధ్యలో నుండి వెళ్తున్న 33/11 హై టెన్షన్ వైర్లు తొలగించాలని మా నాయకుంట గ్రామ యువకులు ఉప్పుల శాంతికుమార్ చిప్పలపల్లి వంశీ కుమార్ ప్రజావాణిలో ఆర్డీవో కృష్ణారెడ్డి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలిగౌరారం నుండి మోత్కూర్ వైపు కు మానాయికుంట మధ్యలో నుండి హై టెన్షన్ వైర్లు గత కొన్ని సంవత్సరాల కింద తీసుకువెళ్లడం జరిగింది.ఈ మధ్యకాలంలో మానాయికుంట –గురజాల వంతెన నిర్మించడంతో రోడ్డు ఎత్తు పెరిగి వైర్లు కిందికి కిందికి అయ్యి రోడ్డు వెంబడి ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గాలి అధికంగా వీసినప్పుడు వైర్లు తెగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గతంలో కూడా ఆర్డిఓ దృష్టికి తీసుకు వచ్చామని వారు తెలియజేశారు.ఈ సందర్భంగా స్పందించిన ఆర్డీవో గారు వెంటనే ఎలక్ట్రికల్ ట్రాన్స్కో డి ఈ కి ఫార్వర్డ్ చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారని వారు తెలియజేశారు



## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి
### ఎఐసిసి అబ్జర్వర్ సచిన్ సావత్

**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 15 (జనం సాక్షి)**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలని ఎఐసిసి అబ్జర్వర్ సచిన్ సావత్ అన్నారు. సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గం బిఎల్ఎలకు టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎఐసిసి అబ్జర్వర్ సచిన్ సావత్, డిసిసి అధ్యక్షుడు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అని ప్రతి అర్హత కలిగిన ఓటరుగా నమోదు కావడం, వివరాలు సరైనవిగా ఉండేలా చూసుకోవడం అర్హులైన ఓట్లు తొలగించకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా అవసరం. అందుకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. బిజెపి ప్రభుత్వం ఎస్ ఐ ఆర్ పేరుతో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండే ముస్లిం మైనార్టీ ఇతర



ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తుందని బి ఎల్ ఎ లు దానికి సంసిద్ధంగా ఉండి ఓట్లు గల్లంతవ్వకుండా చూడాల్సిన బాధ్యత ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు









**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 15 (జనంసాక్షి)**

ఈరోజ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు జన్మదినోత్సవమును పురస్కరించుకొని నూతి సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచి రక్తదాన శిబిరం నిర్వహించనైనది.అనంతరం 300 మంది వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలం పుణికిపుచ్చుకున్న మహానేతఅని,1961 జూన్ 15 న అఖిలాండ,మాణిక్యమ్మ పుణ్యదంపతులకు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో జన్మించారని,ఆయన హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించి ఆయన అన్న మల్లు అనంతరాములు నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గ మాజీ పార్లమెంట్ సభ్యులు మరణానంతరం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరి అంచలంచెలుగా జాతీయ స్థాయి నేతగా ఎదిగినారని,ఆంధ్రాబ్యాంక్ డైరెక్టర్ గా, పి సి సి కార్యనిర్వహక సభ్యులుగా పి సి సి కార్యదర్శిగా పనిచేసినారని, 2007 లో ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిదుల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనమండలి సభ్యులు ఎన్నికై అనంతరం 2009 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మధిర నియోజకవర్గంలో కంచుకోటను బద్దలుకొట్టి శాసనసభ సభ్యులు గా విజయం సాధించి తన నిరంతర ప్రజాసేవతో మధిర నియోజక వర్గాన్ని కాంగ్రెస్ ఖాతాలోకి మార్చడమే కాకుండా వరుసగా నాలుగు సార్లు శాసనసభ సభ్యులుగా తిరుగులేని విజయం సాధించి రికార్డు సృష్టించిన మహానాయకుడని అన్నారు. ఆయన డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో చీఫ్ విప్ గా, డిప్యూటీ స్పీకర్ గా పని చేశారని,అనంతరం తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ పార్టీ నుండి ప్రతిపక్షనేత పనిచేశారని అనంతరం 2023 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టి ముండుటెండ్లను సైతం లెక్కచేయకుండా ఒక పక్క ఆరోగ్యం సహకరించకపోయినా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1400 కిలోమీటర్లు పాదయాత్ర సాగించి చరిత్ర సృష్టించి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. డిసెంబర్ నుండి తెలంగాణ రాష్ట్ర నాల్గవ ఉప ముఖ్యమంత్రి గా, ఆర్థిక,ప్రణాళిక,ఇంధన శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించి గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టి రాష్ట్ర ఆర్థిక వనరులు సమకూర్చుతూ ,అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలగా చూస్తూ బడుగు,బలహీన, మరియు అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కొరకు సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న కృషీవలురని అన్నారు.అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు. ఆయనను ఆదరించి తిరుగులేని విజయాన్ని అందించిన మధిర నియోజకవర్గ మరియు ఖమ్మం జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెస్తున్నారని, ఆయన సౌమ్యత,నిరాడంబరత మరియు సంయమనం పాటిస్తూ రాజకీయాల్లో ఎంతటి ఆరోపణలు ఎదురైనా తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ నిబద్ధతతో సమాధానం ఇవ్వడం ఆయన శైలి అని పదవి ఉన్నా లేక పోయిన నిరంతరం ప్రజల కోసం ఆలోచించే ఆయన వ్యక్తిత్వం ,ప్రస్తుత తరం యువ రాజకీయ నాయకులకు ఒక గొప్ప నిదర్శనం మరియు స్ఫూర్తిదాయకం అని ఆయనకు మరొక్క సారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మరెన్నో జన్మదినోత్సవాలు జరుపు కోవాలని ఆయనకు ఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని సదా ఆదేవుని దీవెనలు ఉండాలని కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు బి యచ్ రబ్బానీ, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, వేజండ్ల సాయి కుమార్, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు కిలారు అనిల్ కుమార్, పట్టాభి, కళ్ళెం వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,యర్రం బాలగంగాధర్ తిలక్, బచ్చలికూర నాగరాజు, జెర్రి పోతుల అంజనీ కుమార్, యడవల్లి నాగరాజు,జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,వేల్పుల మురలి,మూడుముంతల గంగరాజు యాదవ్,మిక్కిలినేని నరేందర్,బిక్షపతి రాథోడ్,కిలారు వెంకటరమణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, కొట్టే రాజశేఖర్, విప్లవ కుమార్,మద్దినేని రమేష్, క్రాంతి , బద్రీ,మొహమూద్,సంపటం నరసింహారావు, ఫరీద్ ఖాద్రి,యాసబోయిన శ్రీశైలం,దేవత్ దివ్య, దేవత్ శంకర్ నాయక్, జహీర్ భాయ్, పంది రాజు గౌడ్,భానోత్ వినోద ,చంద్రిక,ప్రతిభారెడ్డి, లక్ష్మీ, సుకన్య, అరుణ,గంధం సీతామహాలక్ష్మి,నారాయణమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కల్లూరు లో కోలాహలంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు





కల్లూరుజూన్ 15(జనం సాక్షి) కల్లూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను కార్యకర్తలు అభిమానులు సోమవారం కోలాహలంగా నిర్వహించారు. తొలుత కల్లూరు నూతన బస్టాండ్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనుచరులు కల్లూరు పట్టణానికి చెందిన ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే సిరాజుద్దీన్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ సయ్యద్ బాజీ, కార్యవర్గ సభ్యురాలు ఇజ్జ గాని శ్రీలత, జిల్లా కార్యదర్శి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు నూతన బస్టాండ్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కల్లూరు పట్టణ మెయిన్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినభట్టి విక్రమార్క జన్మదిన వేడుకల ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానుల సమక్షంలో అట్టహాసంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు, ఏఎంసి చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ ధారా రంగ, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్ పట్టణ కమిటీ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని డిప్యూటీ సీఎం విక్రమార్క జన్మదిన వేడుకల కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు కార్యకర్తలకు ప్రయాణికులకు స్వీట్లు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సిరాజుద్దీన్, జిల్లెల్ల కృష్ణారెడ్డి, బొల్లం రామారావు, దామాల రాజు, మేకల రవికుమార్, నోటి కృష్ణారెడ్డి, బొల్లం శంకర్ గౌడ్, దామాల సురేష్, కుంచాల వీరయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలకుంట నరసింహారావు, కాటేపల్లి కిరణ్ కుమార్, పొన్నూరు వెంకటేశ్వరరావు, దేవరపల్లి శ్రీనివాసరావు, భైర్ల కాంతారావు, షేక్ బాబు హుస్సేన్, షేక్ ఇబ్రహీం, జిల్లా మైనార్టీ నాయకులు ఎస్ కే బాజీ ,పలువురు కార్యకర్తలు అభిమానులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, గుండ్ల పుల్లారావు, ఉబ్బన రాంబాబు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా నిల్వలు ముందస్తుగా ఏర్పాటు చేయాలి

## తెలంగాణ రైతు సంఘం

**కల్లూరుజూన్ 15(జనంసాక్షి)**

ఖరీఫ్ వ్యవసాయ సీజన్ కు సంబంధించి రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేసేందుకు ముందస్తుగా యూరియా నిల్వలు ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి ముదిగొండ అంజయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కల్లూరులోని రైతు వేదిక వ్యవసాయ కార్యాలయంవద్ద రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ముదిగొండ అంజయ్య మాట్లాడుతూ నకిలీ విత్తనాలు సరఫరా చేసే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కంపెనీ లైసెన్సులు రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు . రాష్ట్రంలో నకిలీ నాసిరకం విత్తనాలు అత్యధికంగా రైతులకు చేరుతున్నాయని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు . గుర్తింపు పొందిన విత్తన సంస్థలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ మార్కెట్లలో కొనుగోలు చేసిన మొక్కజొన్నల రైతులకు రెండు నెలలు గడిచిన ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని అన్నారు. వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.యూరియా యాప్ ఎత్తివేయాలని. లేని పక్షంలో ప్రత్యక్షంగా ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అనంతరం వ్యవసాయ శాఖ అధికారి మాధ బత్తుల రూప కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు సామినేని హనుమంతరావు, మాదల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు తన్నీరు కృష్ణార్జునరావు, రైతులు మండేపూడి చిన్న నాసరయ్య, అల్లి రాజేష్ ,ఎస్కే హుస్సేన్ ,తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం కార్పొరేషన్, (జనం సాక్షి)**
"అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి మధ్యవర్తులు లేకుండా, వంద శాతం పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ.16,64,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అంద జేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ నిధులు కొండంత అండగా నిలుస్తున్నాయన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు రూపాయి కూడా పక్కదారి పట్టకుండా, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా పారదర్శకంగా పంపిణీ చేస్తూ నేరుగా లబ్ధిదారుల చేతులకే ఈ ఆర్థిక సాయం అందేలా చూస్తున్నామని వివరించారు. కార్పొరేట్ వైద్య భారాన్ని మోయలేక సతమతమవుతున్న పేద కుటుంబాలకు ఈ సీఎంఆర్ఎఫ్ సహాయం ఎంతో భరోసానిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే వేదికగా ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




### బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి

# త్రివేణి విద్యార్థుల నగదు వితరణ

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా త్రివేణి పాఠశాలల విద్యార్థులు సేకరించిన సహాయనిధి నుంచి 1,01,116రూ నిధిని డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి బసవతారకం హాస్పిటల్ చైర్మన్, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ గారికి అందించి, శాలువాతో సత్కరించారు. త్రివేణి పాఠశాల ల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, బసవతారకం హాస్పిటల్స్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ ని వారి జన్మదినం సందర్భంగా కలిసి పిల్లలు సేకరించిన నిధి నుంచి 1,01,116 రూపాయలు అంద జేయడం జరిగింది. త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి సంస్థలు మానవత్వం మనిషి తత్వం అనే నినాదంతో అనేక ఛారిటీ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి అని తెలియజేశారు. కరోనా సమయంలో గానీ, మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా కాని, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మజ్జిగ ప్యాకెట్లు, మంచి నీటి ప్యాకెట్ల వితరణలో గాని, జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో నిధిని సేకరించి ప్రతి సంవత్సరం గవర్నర్ సహాయనిధికి అందజేయడం జరుగుతుంది. ఇలా ఎప్పుడు ఏ అవసరం వచ్చినా త్రివేణి విద్యాసంస్థలు, త్రివేణి విద్యార్థులు ఛారిటీ కార్యక్రమాలలో ఎప్పుడు ముందుంటారని డైరెక్టర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సినీ నటుడు బాలకృష్ణ మాట్లాడుతూ త్రివేణి పిల్లల సహాయ మరియు సేవా నిరతిని కొనియాడుతూ పిల్లలు యువత ౼రానికి నాయకులు నవతరానికి వారధులు, భావితరానికి భారత దేశ మహాశక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలలకు సంబంధించిన సి ఓ అడ్మిన్ అప్పారావు,సి ఆర్ ఓ లు వెంకట్రావు, సాయి నరసింహారావు, సుబ్బారావు, సెంట్రల్ ఎకౌంట్స్ ఆఫీసర్ చెంచా రావు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

### సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

కల్లూరు జూన్ 15(జనం సాక్షి)
ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల చేత సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తామని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తెలిపారు. సోమవారంకల్లూరు సబ్-కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన

ప్రజా వాణిలో వివిధ గ్రామాలు మండలాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయం, విద్యుత్, పౌర సరఫరాలు ఇతర శాఖలకు చెందిన సంబంధిత అధికారులు హాజరైనారు.ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని అన్ని మండలాల కు చెందిన రెవిన్యూ పంచాయతీరాజ్, విద్యుత్ , ఆరోగ్య, అగ్రికల్చరల్, పంచాయతీరాజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి: జంగిలి వెంకటరత్నం

**అన్నపురెడ్డిపల్లి జూన్ 15 (జనంసాక్షి):**
మండల పరిధిలో జానకీపురం గ్రామంలో పలువురు పేద బీసీ పోడు సాగుదారులు అనేక సంవత్సరాల నుండి పలు రకాల పంటల సాగు చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు.2012 సంవత్సరంలో సర్వే చేసి సర్వే పత్రాలు కూడా ఇచ్చారు.కానీ ఇంత వరకు పోడు పట్టాలు ఇవ్వలేదు. సోమవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి తహశీల్దార్ స్వర్ణ కు పోడు పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ జానకీపురం గ్రామంలో పలువురు ముతరాశులు,యాదవులు గత 15 సంవత్సరాల నుండి పోడు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.అయిన పట్టాలు లేక అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారు.వారందరికీ ప్రభుత్వం పోడు పట్టాలు ఇచ్చి వారి ఆర్థికాభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో లింగాన బోయిన వెంకటేశ్వర్లు,నూనె కోటయ్య,కొమరబోయిన కృష్ణయ్య పాల్గొన్నారు.



## రాయిగిరి చెరువు నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి

మత్స్యకార కుటుంబాలు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థజలాలు చెరువులోకి చేరకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, చెరువు నీటిని శాస్త్రీయంగా పరీక్షించి కాలుష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని సంఘ సభ్యులు అధికారులను కోరారు. చెరువును పరిరక్షించి మత్స్యకార కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బస్వాపురం మత్స్యపారిశ్రామిక సహకార సంఘ సభ్యులు, మత్స్యకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం



**ఖమ్మం కార్పొరేషన్, (జనం సాక్షి)**
కేంద్రంలో పాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పట్టణ శివారు ప్రాంతాలు అన్నింటిని మున్సిపాలిటీలలో కార్పొరేషన్లలో కలిపి కోట్లాదిమందికి ఉపాధి హామీ పనిని తొలగించడం జరిగింది. దీని ఫలితంగా పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోయి కొనుగోలు శక్తి పడిపోయి దీనస్థితిలో కుటుంబాలు గడుపుతున్నారు అర్ధాకలితో జీవిస్తున్నారు ఇంకా పట్టణ గ్రామీణ ప్రాంతాలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయి రైతు కూలీలు వ్యవసాయ పనులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు వ్యవసాయ పనులు లేని పరిస్థితుల్లో ఈ ఉపాధి హామీ పని వారికి ఆసరాగా నిలబడుతూ వస్తున్నది ఉపాధి పనిని తొలగించడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పట్టణ ప్రాంతాలలో ఉపాధి పని కల్పించాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చేసిన వాగ్దానం అమలు చేయాలని పట్టణ ప్రాంతాల్లో సంవత్సరానికి 150 రోజులు పని కల్పిస్తామని రోజు కూలి 400 ఇస్తామని హామీ ఇచ్చారు మరోవైపు రైతు కూలీలందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వ ఏర్పడి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు అమలు లేదు ఎప్పటికైనా ప్రభుత్వం ఈ హామీని నిలబెట్టుకోవాలని వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై విక్రం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే ఉపాధి హామీ పనులు తగ్గించాలని కుట్ర పన్నుతుంది పనిలో భాగంగా కేంద్ర బడ్జెట్లో సంవత్సరానికి నాలుగు లక్షల కోట్లు కేటాయించాలి కానీ కేవలం 69 వేల కోట్లు మాత్రమే కేటాయిస్తున్నారు వంద రోజులు జరగవలసిన పని 50 .60 రోజులు మాత్రమే జరుగుతుంది దీనివల్ల గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలు పేద ప్రజలు పనులు దొరక్క తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. నేడు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి. ఉపాధి హామీకి హాని కలిగించే వి బి జి రాంజీ బిల్లు తీసుకురావడం మోడీ ప్రభుత్వ దుర్మార్గపు చర్య. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు ఇవ్వాలని అప్పుడే ఉపాధి హామీ పనులు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వం బెదిరిస్తుంది . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారు శక్తులకు దేశ సంపాదన కట్టబెట్టకుండా. దేశానికి ఉత్పత్తి శక్తులైన రైతు కూలీలకు రైతులకు కార్మిక వర్గానికి దోహదపడే చర్యలు చేపట్టాలని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలియజేశారు భవిష్యత్తులో పట్టణ ప్రాంతాలలో ఉపాధి పనులు కల్పించ కపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరగబోయే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు.. ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ కార్యదర్శి పడగల నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు గద్దల రత్తమ్మ మొర్రి మేకల వెంకన్న సారంగి పాపారావు వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ నాయకులు అగ్రహారం సైదులు కూచిపూడి నరేష్. ఎస్.కె హిమం గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బోడబట్ల సుదర్శన్ గద్దల జనార్ధన్ పెంటయ్య భద్రం రెడ్డి మధు పడిగల వీరయ్య మత్స్య కార్మిక సంఘం పగడాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మేరు సమాజ సంక్షేమమే లక్ష్యం

**తెలంగాణ మేరు కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకటరాజం**

**కొలనుపాక మేరు మఠంలో చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం**

**నూతన ఆలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం**



**భువనగిరి, జూన్ 15 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని చారిత్రాత్మక కొలనుపాక మేరు మఠంలో మేరు మఠం కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మేరు కార్పొరేషన్ చైర్మన్ వెంకటరాజం, వైస్ చైర్మన్ మాడిశెట్టి లక్ష్మీనారాయణ కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మేరు కులస్తులు పాల్గొని నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడిన మేరు కార్పొరేషన్ చైర్మన్ వెంకటరాజం మాట్లాడుతూ, తాము బాధ్యతలు స్వీకరించిన వెంటనే కార్యాలయా లకే పరిమితం కాకుండా నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవాలని నిర్ణయించుకున్నా మని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలను పర్య టిస్తూ మేరు సమాజానికి సంబంధించిన సమస్యలు, అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మేరు సమాజంలోని పేద మరియు బడుగు కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మేరు కులస్తులు ఎవరూ అధైర్యపడవద్దని, కార్పొరేషన్ ద్వారా సాధ్యమైనంత మేరకు వారి అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. సమాజ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కొలనుపాక మేరు మఠం నూతన ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి సేవా కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కమిటీ అధ్యక్షులుగా వెంపటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా మాడిశెట్టి శేఖర్, కోశాధికారిగా కొత్త బాలకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. వారితో పాటు కార్యవర్గ సభ్యులు, కార్యదర్శులు, గౌరవ సలహాదారులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రమేష్, మాడిశెట్టి శ్రీనివాస్, డీకొండ ప్రకాష్, గోరువంతం రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో మేరు సమాజానికి చెందిన సోదరులు, మఠం కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు నిషేదించాలని కలెక్టర్ కు వినతి. రాపోలు నవీన్ కుమార్

**నేరేడుచర్ల జూన్ 15 (జనంసాక్షి):**
ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు, పుస్తకాల బలవంతపు అమ్మకాలను నిషేదించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు తేజస్ నంద లాల్ కి బిఆర్ఎస్ హుజుర్ నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ ప్రజావాణి లో వినతి పత్రం అందిస్తూ హుజుర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రయివేట్ స్కూలు ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది అని తల్లిదండ్రులను పుస్తకాలు,యూని ఫార్ములు కొనాలని బలవంతం చేయడం జరుగుతుంది అని పారదర్శకమైన ఫీజు విధానం,విద్యార్థులు తల్లిదండ్రుల హక్కులకు గౌరవం అని, ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజులు,పుస్తకాల బలవంతపు అమ్మకాలకు అడ్డుకట్ట వెయ్యాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఉద్యమం ఉధృతం చేస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా వెంటనే ఆ ప్రయివేట్ స్కూల్ మీద చర్యలు తీసుకోవాలని డీఈవో అశోక్ గారిని ఆదేశించడం జరిగింది.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ ఆపాలి డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ డిమాండ్

**హుజూర్‌నగర్, (జనంసాక్షి):**
పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లు చేయడాన్ని ఆపాలని డివైఎఫ్ఐ , ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. సోమవారం డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలకు డిమాండ్ లేఖలను అందజేశారు. ఈ సందర్భంగా మీసాల వీరబాబు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా మాత్రమే ఫీజులు వసూలు చేయాలని, తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపకూడదని కోరారు. విద్యాహక్కు చట్టం ప్రకారం పేద, బలహీన వర్గాల పిల్లలకు 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలలు విద్యార్థులను పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేయాలని బలవంతం చేయకూడదని, ఫీజుల వివరాలను పారదర్శకంగా ప్రకటించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఫిట్‌నెస్ కలిగిన బస్సులు, ఆటస్థలం, లైబ్రరీ, ఫైర్ సేఫ్టీ వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థుల హక్కులను కాపాడడం, తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడం, ప్రభుత్వ నిబంధనల అమలు కోసం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతాయని తెలిపారు. సంబంధిత అధికారులు కూడా ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి నందిగామ లోహిత్, డివైఎఫ్ఐ నాయకులు రామాల అనిల్, గొబ్బి అబ్రహం, నక్కినబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అండర్ 15 బాలుర భాక్సింగ్ పోటీల్లో మిర్యాగూడ క్రీడాకారులకి గోల్డ్ మెడల్ , సిల్వర్ మెడల్స్



**జనంసాక్షి మిర్యాలగూడ :**
రాష్ట్ర స్థాయి అండర్ 15 బాలుర మరియు బాలికల భాక్సింగ్ టోర్నమెంట్ లి మిర్యాలగూడ కి చెందిన సుజాన్ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది.ఎస్. కే సుపియా, బి. యోగిత లు సిల్వర్ మెడల్,ఎస్. కే ఆఫ్షన్ బ్రాంజ్ మెడల్, ఎస్. కే రాయండి బ్రాంజ్ మెడల్, ఎస్ కే ఇమ్రాన్ బ్రాండ్ మెడల్, బ్రాంచ్ సాధించడం జరిగిందని జిల్లా యువజన క్రీడా అధికారి అక్బర్ అలీ తెలిపారు. ఈ నెల 22 నుంచి 30 వరకు జలంధర్ లో జరిగే లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సి టీ లో జరిగే బాలుర మరియు బాలికల భాక్సింగ్ పోటీలకు పి. సుజాన్ ఎంపికయినట్లు తెలిపారు. వీరంతా మిర్యాలగూడ శిక్షణ శిబిరం నందు శిక్షణ పొందినట్లు తెలిపారు.మెడల్స్ సాధించిన, ఎంపికయినా క్రీడాకారులకు జిల్లా క్రీడాధికారి అభినందనలు తెలియజేసారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన కౌన్సిలర్ రాధిక రమేష్

**భూదాన్ పోచంపల్లి, జూన్ 15 (జనం సాక్షి):**
పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 13వ వార్డు కౌన్సిలర్ రాధిక రమేష్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యపై మరింత శ్రద్ధ కనబరిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. కృష్ణయ్య, ఏఏపీసీ అనూష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వర్షాకాలానికి ముందస్తుగా తమ్మరవాగు పూడికతీత పనులు

**కోదాడ (జనం సాక్షి):**
కోదాడ పట్టణంలోని తమ్మరవాగు బ్రిడ్జిని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, కమిషనర్ రమాదేవి సోమవారం పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న పూడికతీత పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపాలిటీ ముందస్తు చర్యలు చేపడుతోందన్నారు. తమ్మరవాగులో పూడిక తొలగించడం ద్వారా వర్షపు నీటి ప్రవాహం సాఫీగా జరిగి వరద ముప్పు తగ్గుతుందని తెలిపారు. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ డ్రైనేజీలు, కాల్వల పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాల సమయంలో నీరు నిల్వ కాకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలు కూడా చెత్తను కాల్వల్లో వేయకుండా మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు కాటంరాజు, నాగేశ్వరరావు, గంధం బాలేంద్ర పాండు, మాజీ వైస్ ఎంపీపీ మందలపు శేషయ్య, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సోమవారం.. పచ్చలకట్ట సోమేశ్వరుడి సన్నిధిలో భక్తుల సందడి



**భువనగిరి, జూన్ 15 (జనం సాక్షి)**
భువనగిరి పట్టణంలోని ప్రసిద్ధ పచ్చలకట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. స్వామివారి దర్శనం కోసం ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు, ఆలయ ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అమావాస్య, సోమవారం ఒకేరోజు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా ఈసారి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి బోరెడ్డి సంతోష్ రెడ్డి, శిరీష దంపతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, జీనియస్ స్కూల్ నుండి ఆలయం వరకు వచ్చే మార్గంలో ఉన్న పెద్దబావి కల్వర్టు దెబ్బతిన్న పరిస్థితిని పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని హెచ్ఎండీఏ అధికారులకు సూచించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, చల్ల గురువుల కృష్ణవేణి-రఘుబాబు, జంగిటి వినోద్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కాకునూరి మహేందర్, రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, ఆలయ కమిటీ డైరెక్టర్ స్వాతి, దర్గా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే వందలాది మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# బత్తుల పరమేష్ గురుస్వామికి ఆక్సిజన్ బుక్ ఆఫ్ నేషనల్ అవార్డు ప్రధానం

## అఖండ సుందర హనుమాన్ చాలీసా పారాయణం 14 గంటల సుదీర్ఘ గానం

కొండమల్లేపల్లి, జూన్ 15, (జనంసాక్షి): నమ్మిన దైవంపై పరిపూర్ణమైన అంకితభావం కలిగిన వ్యక్తి నిరంతరం ఆంజనేయ స్వామి సేవలో తరిస్తూ ఆంజనేయుడి కోవెల లేని ఊరు ఉండదు ఒకచోట సంజీవరాయడిగా మరోచోట సహకార ఆంజనేయుడిగా ఇంకోచోట వీరాంజనేయుడిగా ఊరూరా అభయమిస్తూ నిస్వార్థ భక్తికి, అపారమైన శక్తికి, ధైర్యానికి, వినయానికి ప్రతీక అయిన శ్రీ ఆంజనేయ స్వామి ఉంటాడని 23 సంవత్సరాలుగా ఆంజనేయ స్వామి మాలాధారణ ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామానివాసి కొండమల్లేపల్లి పట్టణంలో స్థిరపడ్డ బత్తుల పరమేష్ గురుస్వామి ఖమ్మం జిల్లాలోని ఎన్ఎస్పి రామగిరి రామాలయంలో ఆదివారం ఉదయం 6.45 నుండి రాత్రి 8.45 వరకు అఖండ సుందర హనుమాన్ చాలీసా పారాయణంలో 14 గంటల సుదీర్ఘ గానం అందించినందుకుగాను బత్తుల పరమేష్ గురు స్వామిని అభినందిస్తూ




నాగసాయి గురుస్వామి, కంజర శ్రీను గురుస్వామి చేతుల మీదుగా ఆక్సిజన్ బుక్ ఆఫ్ నేషనల్ అవార్డును అందించారు. ప్రపంచ శాంతి కోసం అఖండ సుందర హనుమాన్ చాలీసా పారాయణంలో సుమారు 800 మంది గురుస్వాములు పాల్గొనగా 20 మంది గురు స్వాములు మాత్రమే ఆక్సిజన్ బుక్ ఆఫ్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆక్సిజన్ బుక్ ఆఫ్ నేషనల్ అవార్డు కార్యక్రమం ఎన్ఎస్పి రామగిరి రామాలయ ప్రధాన అర్చకులు సముద్రాల వెంకట నరసింహచార్యులు, వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ రికార్డ్ ఇండియా కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్ తెలంగాణ చీఫ్ కోఆర్డినేటర్ పంజా మాలతీ నాయుడుల ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల పరమేష్ గురుస్వామి మాట్లాడుతూ ఆక్సిజన్ బుక్ ఆఫ్ నేషనల్ అవార్డు పొందడం ఎంతో సంతోషకరమని భవిష్యత్తులో కూడా శ్రీ ఆంజనేయ స్వామి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు. అనంతరం ఆక్సిజన్ బుక్ ఆఫ్ నేషనల్ అవార్డు పొందిన బత్తుల పరమేష్ గురుస్వామిని ఆధ్యాత్మిక సామాజిక సేవకులు, గురుస్వాములు, పట్టణ పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వారి ఆత్మీయ బంధుమిత్రులు అభిమానులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



## మేళ్లచెరువులో బడిబాట కార్యక్రమం

### 3-5 ఏళ్ల పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించాలి

### సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాస్ రెడ్డి

**మేళ్లచెరువు మండలం ( జనం సాక్షి )**

మండల కేంద్రంలో ఈరోజు బడిబాట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. మూడు నుండి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో తప్పనిసరిగా చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం, ప్రీ-ప్రైమరీ విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బడి ఈడు పిల్లలను 100% నమోదు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అంగన్వాడీ టీచర్లకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి

### రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆక్టివిస్ట్ సొసైటీ (ఆర్టిఐఏఎస్)-రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర, కిషన్ నాయక్

**దేవరకొండ, జూన్ 15 (జనంసాక్షి )**



డా,, కొర్ర. కిషన్ నాయక్
RTIAS రాష్ట్ర అధ్యక్షులు
ఫోన్ నెం 9885122005

రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న ప్రైవేట్ పాఠశాలల ఫీజులను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే “ఫీజుల నియంత్రణ చట్టం” తీసుకురావాలని ఆర్టిఐఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర. కిషన్ నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.విద్యా వ్యాపారమే పరమావధిగా సాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల ధనదాహానికి సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులు బలైపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డా,, కొర్ర. కిషన్ నాయక్ మాట్లాడుతూ... ఫీజుల పేరుతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయని మండిపడ్డారు.విద్యా ప్రమాణాలను పెంచడం పక్కన పెట్టి,కేవలం లాభార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలను నడుపుతున్నారని విమర్శించారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా,విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల ప్రాంగణాల్లోనే పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్,టై,బెల్ట్,మరియు యూనిఫామ్‌లను విక్రయిస్తూ ప్రైవేట్ యాజమాన్యాలు దోపిడీకి తెరలేపుతున్నాయని మండిపడ్డారు.

బయట మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు ఈ వస్తువులను పాఠశాలల్లోనే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయం అని అన్నారు.

కళ్ళ ముందే ఇంతటి దోపిడీ జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను క్రమబద్ధీకరించడానికి తక్షణమే ఒక బలమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి.

నిబంధనలు ఉల్లంఘించి స్కూల్ క్యాంపస్‌లలో పుస్తకాలు,యూనిఫామ్‌లు విక్రయిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలను, నిబంధనలను పారదర్శకంగా బోర్డులపై ప్రదర్శించేలా చూడాలి.సామాన్యుడికి విద్యను దూరం చేస్తున్న ఇటువంటి వ్యాపార ధోరణిపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి,తనిఖీలు చేపట్టాలని సూచించారు.



## టిఆర్ఎస్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట వైకుంఠ ద్వారం నుండి భువనగిరి కలెక్టర్ ఆఫీస్ వరకు భిక్షాటన చేస్తూ నిరసన

**యాదగిరిగుట్ట జూన్ 15 (జనంసాక్షి)**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో తెలంగాణ రక్షణ సేన(టిఆర్ఎస్) ఆధ్వర్యంలో నిరసన జరిగింది. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కల్పించాలని కోరుతూ భిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో నిరసన చేసారు తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ ఇంఛార్జ్ కందాడి మణిపాల్ రెడ్డి. యాదగిరిగుట్ట వైకుంఠ ద్వారం నుండి భువనగిరి కలెక్టరేట్ వరకు భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశాడు. ఉద్యోగ నోటిఫికేషన్ వేయాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగులు, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ నిరసన చేపట్టాడు. యాదగిరిగుట్ట వైకుంఠ ద్వారం నుండి భువనగిరి కలెక్టర్ ఆఫీస్ వరకు భిక్షాటన చేస్తూ వెళ్లి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ 8 డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని ప్రజావాణి లో అధికారులకు అందజేశారు. కార్యాలయంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలో ముద్దు



**మేళ్లచెరువు (జనంసాక్షి)**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేళ్లచెరువు నందు ఈరోజు పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాస్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ , వార్డు మెంబర్స్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సర్పంచ్ గారి చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నారపరెడ్డి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్నటువంటి మౌలిక వసతులు గురించి వివరించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచడానికి ప్రజాప్రతినిధుల మరియు గ్రామ పెద్దల సహకారం కోరడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు మెంబర్ సైదిరెడ్డి వారి బాబును ఆరవ తరగతిలో చేర్పించారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని వినూత్నంగా బడి బోనం కార్యక్రమం..

**యాదగిరిగుట్ట జూన్ 15 (జనంసాక్షి)**

యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలో మాజీ సర్పంచ్ భీమగాని రాములు మాధవి గౌడ్ ఆధ్వర్యంలో వినూత్నంగా బడిబోనం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ ఈ బడి బోనం కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని ఉచితంగా దుస్తులు, భోజనం అందిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్య కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు బోధిస్తారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేరిపించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థిని విద్యార్థులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ ఖర్చు తగ్గించుకోవాలని కోరుతున్నారని, దీంతోపాటుగా ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే కూడా లక్షలాది రూపాయలు




తల్లిదండ్రులకు మిగులుతాయి, అని దీని వల్ల కూడా ఎంతో ఆదా జరుగుతుందని ఆయన అన్నారు. తాను గతంలో పెద్ద కందుకూరులో ఎన్నారైలు దాతల సహకారంతో పాటు తన సొంత ఖర్చులతో పక్కా ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నిర్మించానని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో మూడు ర్యాంకు వచ్చిన శశాంకు చాలువాలతో సన్మానించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అంతకముందు ఆయన ప్రదర్శనగా గ్రామస్తులతో కలిసి బడి భోనం ఎత్తుకొని ఇల్లులు తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ప్రదర్శన నిర్వహించారు . వినూత్నంగా నిర్వహించిన ఈ బడి బోనం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బడి బోనం కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్న మాజీ సర్పంచ్ భీమ గాని రాములు మాధవి గౌడ్ లను గ్రామస్తులు పలువురు పెద్ద ఎత్తున అభినందించారు. జిల్లాలో ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

# వైద్య రత్న డా. ఎం.వి. కోటిరెడ్డి కి ఘన పదవీ విరమణ సన్మానం



**భద్రాచలం జూన్ 15 (జనంసాక్షి)**

భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో సుదీర్ఘకాలం పాటు విశేష వైద్య సేవలను అందించి, ప్రజల గుండెల్లో అపారమైన అభిమానాన్ని సంపాదించు కున్న డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం సోమవారం రాఘవనిలయం భద్రాచలంలో ఘనంగా నిర్వహించారు. భద్రాచలం రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సన్మాన మహోత్సవంలో పలువురు వైద్యులు, ప్రజాప్రతి నిధులు, సామాజిక కార్యకర్తలు, మిత్రులు, ఆయన కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ కోటిరెడ్డి సేవలను కొనియాడారు. వైద్య రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలు, ఆయనకున్న నిరాడంబర వ్యక్తిత్వం, రోగుల పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని వక్తలు కొనియాడారు. ఈ క్రమంలో పలువురు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన, గిరిజనులు, పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించే ఈ భద్రాచలంలో, నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు డాక్టర్ కోటిరెడ్డి గత 12 సంవత్సరాలుగా వేలాది మంది రోగులకు నాణ్యమైన వైద్యం అందించి ప్రజల గుబడెల్లో నిలిచారన్నారు. ఈ ఘనత ఒక్క డా. కోటిరెడ్డి కే దక్కుతుందని, ఇంతటి మంచి పేరు తెచ్చిన కోటిరెడ్డి తల్లిదండ్రులకు వక్తలు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. అనంతరం డా. కోటిరెడ్డి దంపతులను గజమాలతో, శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులందరూ ఆయన పదవీ విరమణ జీవితం సుఖసంతోషాలతో, ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని ఆ రామచంద్రస్వామిని కోరి ప్రార్థించారు. ఈ కార్యక్రమం భద్రాచలం రెడ్డి భవన్ కన్వీనర్ మందపాటి సుధాకర్ రెడ్డి, ఈ సి మెంబర్ బోగాల శ్రీనివాస్ రెడ్డి, ఆడిట్ మెంబర్ జి.వి. రమణా రెడ్డి, సభ్యులు క్వెస్ట్ రాజా రెడ్డి, మారం వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి ప్రముఖులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి, గాదె మాధవ రెడ్డి, బిలిపెల్లి రంగారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి.వి. రమణా రెడ్డి, మోర్తాల సిద్ధారెడ్డి, రామకృష్ణ రెడ్డి, సిపిఎం పార్టీ బాల నర్సారెడ్డి, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ రామిరెడ్డి, అన్నెం కోటి రెడ్డి, సూర్య హాస్పటల్ జయచంద్రా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చైతన్య రెడ్డి, బి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి, ఏరియా హాస్పిటల్ సుపెరిడెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ నరసింహ రెడ్డి, డాక్టర్ శేషారెడ్డి, డాక్టర్ యుగంధర్ రెడ్డి, డాక్టర్ సుకృత, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ పవన్ రెడ్డి, గీతా పావని, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ సాయి తేజ్ రెడ్డి దంపతులు, నియోజకవర్గ సోదర సోదరీమణులు దంపతులతో సహా పాల్గొని కోటిరెడ్డి గారికి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలియజేశారు.



## గిరిజన కుటుంబాలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించాలి

### ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్

**భద్రాచలం జూన్ 15 (జనంసాక్షి)**

సుదూర ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో దరఖాస్తులు చేసుకొన్న గిరిజనులకు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బారులో గిరిజనుల నుండి ఆయన యూనిట్ అధికారుల సమక్షంలో అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ వీలైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలన్నారు. అర్జీలలో పోడు భూముల పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు రుణాల కొరకు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు, బోరు, మోటారు కొరకు, మారుమూల గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించుట కొరకు దరఖాస్తులందా యన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఏటీడీవో పీసా అధికారి అశోక్, ఏవో సున్నం రాంబాబు, కొండరెడ్ల అధికారి గన్యా, ఏపీఓ పవర్ వేణు, ఏ డి ఎమ్ హెచ్ ఓ సైదులు, హౌసింగ్ ఏఈ హేమంత్, జేడీఎం హరికృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ రవితేజ పాల్గొన్నారు.

## మొహర్రం ఏర్పాట్లకు పాశం గోపాల్ రెడ్డి ఆర్థిక సహాయం



**గుర్రంపోడు, జూన్ 15: (జనంసాక్షి):**

గుర్రంపోడు మండల కేంద్రంలోని పాత ఊరిలో త్వరలో జరిగే మొహర్రం పండుగను పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఉదారత చాటుకున్నారు. పండుగ వేడుకల నిర్వహణ కోసం స్థానిక పీర్ల కొట్టం మరమ్మతు పనులకు ఆయన తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.గ్రామస్తులు పండుగను ఎలాంటి ఇబ్బందులు లేకుండా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు వేముల యాదయ్య, ముస్లిం ప్రతినిధులు అమీర్, షరీఫ్, షాబు, స్థానిక నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. తమ పండుగ ఏర్పాట్లకు ఆర్థిక సాయం అందించినందుకు పాశం గోపాల్ రెడ్డికి ముస్లిం పెద్దలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య

### విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలి

### ఎంఈఓ ఎం.శ్రీనివాస్

**ఖమ్మం రూరల్, జూన్ 15 (జనంసాక్షి)**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరై కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రూరల్ మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీనివాస్ పిలుపునిచ్చారు.సోమవారం నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా మండల పరిధిలోని ఎంపీపీఎస్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎంఈఓ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఇతర విద్యా సామగ్రి అందుబాటులో ఉన్నాయని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా అభ్యసిస్తూ ప్రతి రోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.గ్రామాల్లో బడి ఈడు పిల్లలు ఎవరూ చదువుకు దూరం కాకుండా చూడాలని, పాఠశాలకు రాని పిల్లలను గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ప్రతి పాఠశాలలో 100 శాతం హాజరు నమోదయ్యేలా కృషి చేయాలని కోరారు.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉదయం, సాయంత్రం వేళల్లో వారి చదువును పర్యవేక్షిస్తూ విద్యాభివృద్ధికి సహకరించాలని ఎంఈఓ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్సీ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం, ఉచిత కంటి పరీక్షలు

○చింతకానిలో ఘనంగా వేడుకలు ○వెయ్యి మందికి అన్నదానం

**చింతకాని, జూన్ 15(జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆశ్రయ సేవా సొసైటీ సహకారంతో సోమవారం మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు హాజరయ్యారు.

**సేవా కార్యక్రమాలకు విశేష స్పందన**

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచమర్తి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి యువత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అదే సందర్భంగా ప్రజలకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని కూడా నిర్వహించారు.

**రక్తదానం మహాదానం**

ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రక్తదానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి కొత్త జీవితం అందించవచ్చని తెలిపారు. సేవా భావంతో యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు.

**భట్టి విక్రమార్క నాయకత్వం ఆదర్శప్రాయం**

అనంతరం భట్టి విక్రమార్క చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నాయకులు మాట్లాడారు. మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న భట్టి విక్రమార్క నాయకత్వం ఆదర్శప్రాయమని ప్రశంసించారు.

**కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆవుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, జోన్ ఇన్‌చార్జీలు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు సామాజిక బాధ్యతను చాటిన ఈ వేడుకలు చింతకాని మండలంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## అధికారులు ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ట

**భద్రాచలం జూన్ 15 (జనంసాక్షి)**

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ అధికారుల సమక్షంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ దరఖాస్తుదారులు కోరిన విధంగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలతో పాటు రెవెన్యూ కు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న ప్రజలకు సంబంధిత అధికారులు వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలు వారికి సంబంధించిన వివిధ సమస్యల గురించి నేరుగా ప్రజావాణిలో విన్నవించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దారు తోట రవికుమార్, డీఎల్‌పీవో సుధీర్, డీఏవో భగవాన్ రెడ్డి, ఆర్ అండ్ బి డి ఈ సతీష్, భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# మధిరలో అంబరాన్నంటిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**మధిర, జూన్ 15 (జనంసాక్షి):**
అధికారాన్ని, సామాన్యుడి కన్నీటిని తుడిచే ఆయుధంగా మలుచుకుని,తెలంగాణ గడపపై ప్రజాస్వామ్య విలువలను సుస్థిరం చేస్తున్న అచంచల నాయకుడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పేర్కొన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకుని మధిరలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత, సామాజిక బాధ్యత అందరినీ కట్టిపడేసింది.?ప్రజల క్షేమం కోరుకునే ప్రజాప్రతినిధికి, ఆ దైవమే తోడుగా ఉండాలని కాంక్షిస్తూ..మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. మధిర పట్టణంలో ఉన్న ప్రసిద్ధ శివాలయంలో భట్టి విక్రమార్క పేరు మీద ప్రత్యేక పూజా కార్యక్రమాలను సుజాత నిర్వహించారు. భోళాశంకరుడి సన్నిధిలో అభిషేకాలు,అర్చనలు చేస్తూ, భట్టి విక్రమార్క నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,రాష్ట్ర ప్రజల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తిని భగవంతుడు ఆయనకు ప్రసాదించాలని భక్తితో మొక్కుకున్నారు. నేత క్షేమం అంటే నియోజకవర్గ క్షేమం,ప్రజల అభ్యున్నతి అనే సెంటిమెంట్‌తో చేసిన ఈ ప్రార్థనలు అక్కడి ఉన్నా భక్తులందరినీ పులకింపజేశాయి.

**అన్నదానంతో అభాగ్యులకు అండ**
దైవారాధనతోనే సరిపెట్టకుండా,మానవ సేవయే మాధవ సేవ అనే నిజాన్ని చాటిచెప్పారు. రామాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు, నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ద్వారా ఎంతోమందికి భోజన వసతి కల్పించారు.ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కంటే గొప్ప యజ్ఞం మరొకటి లేదని,భట్టి పుట్టినరోజున పేదలకు కడుపు నిండా అన్నం పెట్టడం ఆ భగవంతుడికి అత్యంత ప్రీతిపాత్ర మని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక సేవాభావం, ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిశాయి.? ప్రజానేత పట్ల ఉన్న అభిమానాన్ని, ఆధ్యాత్మికతతో మేళవించి నిర్వహించిన ఈ వేడుకలు మధిర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి.ఈ కార్యక్రమంలో మున్స్ వైస్ చైర్మన్ కోనా ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సూర్యదేవర కోటేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టీజీఈ హైట్స్‌కు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు స్థలం కేటాయించాలి

## కలెక్టర్‌కు ఉద్యోగ సంఘ నాయకుల వినతి

**ఖమ్మం రూరల్, జూన్ 15 (జనంసాక్షి):**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టీజీఈ హైట్స్‌కు 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించాలని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్, హౌస్ బిల్డింగ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కొండపల్లి శేష ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ పి. విజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీజీఈ హైట్స్‌లో 576 మంది ఉద్యోగుల కుటుంబాలకు సంబంధించిన గృహ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సబ్‌స్టేషన్ ఏర్పాటు అవసరమని వివరించారు. సొసైటీలో భూమి కొరత ఉన్నందున రాజీవ్ స్వగృహ అపార్ట్‌మెంట్ సమీపంలోని ప్రభుత్వ భూమిలో నుంచి సుమారు ఒక ఎకరం స్థలాన్ని కేటాయించాలని కోరారు.ఈ వినతిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా కోశాధికారి వెంకన్న పాల్గొన్నారు.



# అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పది

**సూర్యాపేట(జనంసాక్షి):**
అమావాస్య తిథి సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ రీజియన్ 5 ఆర్సీ యామా సంతోష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానమెంతో గొప్పదని అన్నారు.అన్నదానంతో ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని తెలిపారు.ఎన్నో వేల జన్మలకు గాని మానవ జన్మ ప్రాప్తించదని, అటువంటి జన్మనిచ్చిన మన పూర్వీకులను గుర్తుంచుకుని ప్రార్థించాలని పేర్కొన్నారు. అమావాస్య తిథి రోజున పితృ దేవతలకు పూజలు చేసి, వారిని స్మరించుకోవడం అన్ని విధాలుగా శుభాలను చేకూరుస్తుందని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి దాతల సహకారం మరువ లేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్, బిక్కుమల్ల కృష్ణ, ఉప్పల శ్రవణ్, సోమా ప్రవీణ్, శ్రీరంగం రాము, దాతలు చందా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: టీయూసీఐ

పినపాక, జూన్ 15 (జనంసాక్షి):
గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెం.6 లేదా జీవో నెం.60 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా అధ్యక్షుడు ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం పినపాక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఎంపీడీవో సంకీర్త్, ఎంపీవో శ్రీనివాస రావు లకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచి పని భారం తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికులను కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి జీవో నెం.6 ప్రకారం పెంచిన వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను తమ పరిధిలో వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపీడీవో, ఎంపీవో హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయండి

**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 15 ( జనంసాక్షి )**
ఈరోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం సిహెచ్ శిరోమణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ఆవుల అశోక్ మాట్లాడుతూ గత మూడున్నర ఏళ్ల క్రితం ఖమ్మంలో మెడికల్ కళాశాల ఏర్పాటయింది దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఖమ్మం ప్రధాన ఆసుపత్రికి జిల్లా నలుమూలల నుండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని భావించారు. వస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు అసలు విషయాలను ప్రక్కన పెట్టి రోగులను ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను నిలిచిపోయిన ఆస్మాల్టిక్ సేవలు ఉచితంగా అందక ప్రజలు నరకయాతన పడుతున్నార నీ ఆయన అన్నారు. మోకాలు ఆపరేషన్లకు ఇతర సర్జరీలకు ఆరోగ్యశ్రీ ద్వారా నిర్వహిస్తున్న ఆ బిల్లులకు సంబంధించి కాంట్రాక్టర్లకు నిధులు ఇప్పించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆయన ఆవేద వ్యక్తం చేశారు. మోకాలి ఆపరేషన్ ఇంప్లాంట్స్ సరఫరా చేసిన వ్యక్తులకు కనీసం మూడు లక్షల మేరకు డబ్బులు ఖర్చవుతున్నాయి ప్రభుత్వం వెంటనే స్పందించి ఆరోగ్యశ్రీకి ప్రత్యేక బడ్జెట్ ని కేటాయించి రోగులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ నాయకులు సిహెచ్ శిరోమణి కోయిల శ్రీనివాస్ కంకణాల శ్రీనివాస్ ప్రతాపునేని శోభ కీలోతు లక్ష్మణ్ తేజ నాయక్ ఎన్ వి రాకేష్ కంకణాల శ్రీనివాస్ జై భరత్ ధరావత్ లక్ష్మణ్ రామనాథం పాపారావు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న డబ్బులు వెంటనే చెల్లించాలి

**మధిర, జూన్ 15 (జనంసాక్షి):**
రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు కు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేయడం జరిగింది. నెలలు గడుస్తున్న మొక్కజొన్న రైతుల ఎకౌంట్లోకి ఇంకా ప్రభుత్వం చెల్లిం చాల్సిన డబ్బులను చెల్లించకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని పెట్టుబడులకు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేసే పరిస్థితి వస్తుందని కాబట్టి రైతులందరికీ వెంటనే మొక్కజొన్న అమ్మకపు డబ్బులును ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులకు సరిపడా యూరియా డిఎపి వంటి ఎరువులను అందుబాటులో ఉండేటట్టు చూడాలని అన్నారు కల్తీ విత్తనాలను పురుగుమందులను అరికట్టాలని కోరారు.ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసాను ఈ సీజన్ ప్రారంభంలోనే అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ బాధిత రైతులను సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎండపల్లి రెవెన్యూ పరిధిలోని చెన్నారం నుండి మల్లారం వెళు ్ళ డొంక రోడ్డు ఆక్రమణకు గురైంది దానిని వెంటనే సర్వే చేసి రోడ్డు నిర్మించవలసిందిగా స్థానిక రైతుల పక్షాన విజ్ఞప్తి చేయడం జరిగింది.వ్యవసాయ పనులు ప్రారంభమైన నేటి నుండి రోడ్డు ఆక్రమణకు గురి కావడం వల్ల రైతులు రాకపోగాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నట్లు తెలియజేశారు ఈ విషయమై తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు వెంటనే స్పందించి రోడ్డు సర్వే చేయించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలోకంచర్ల జామలమ్మగొల్లమందల పెంటమ్మగుంటుపల్లి మురళిగొల్లమందల భూషణంగొల్ల మందల లక్ష్మయ్యదారెల్లి కృష్ణదారెల్లి వెంకటి దారెల్లి అంజిదారెల్లి జోలమ్మ గంధం ఏసోబు తదితరులు పాల్గొన్నారు.



# సత్వర న్యాయానికే లోక్ అదాలత్‌లు

- సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్
- జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్





**హుజూర్ నగర్, (జనంసాక్షి):** సత్వర న్యాయం అందించడానికి లోక్ అదాలత్ లను నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ లు తెలిపారు. సోమవారం స్థానిక న్యాయవాదులతో, పోలీస్ అధికారు లతో విడివిడిగా ఏర్పాటుచేసిన లోక్ అదాలత్ సమీక్ష సమావేశాలలో వారు మాట్లాడుతూ పూర్వం రచ్చ బండల వద్ద గ్రామ పెద్దలు చేసిన పంచాయతీ తీర్మానాల రూపంలో చట్టబద్ధత కలిగిన మధ్య వర్తిత్వ చట్టం రూపొందించబడినదిని ఆ చట్టం ప్రకారం మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులు తమ వివాదమును పరిష్కరించు కున్నట్లయితే దానికి చట్టబద్ధత లభిస్తుందన్నారు. జనాభా పెరుగుదల మూలంగా వ్యక్తుల మధ్య కక్షలు కార్పణ్యాలు ఏర్పడి వివాదాలు చెలరేగి కేసులు నమోదు అవుతున్నాయని, ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకునే విధంగా వారిని చైతన్య పరచాలని న్యాయవాదులను వారు కోరారు. కక్షిదారులు న్యాయస్థానాలకు వచ్చే అవసరం లేకుండా గ్రామస్థాయిలోనే వారి వివాదాల పరిష్కారానికి గ్రామ న్యాయాలయాలు ఏర్పాటు చేసే ప్రక్రియ న్యాయ వ్యవస్థ పరిశీలనలో ఉన్నదని వారు వివరించారు. సమాజంలో మార్పులు తీసు కువచ్చే సత్తా కేవలం న్యాయ వాదులకు మాత్రమే ఉన్నదని అందుబాటులో ఉన్న నేటి సాంకేతికను ఉపయో గించుకొని వృత్తి పరంగా రాణించాలని అలాగే కక్షిదారులకు సత్వర న్యాయం అందించ గలిగితే న్యాయవాదికి వృత్తి పరంగా వ్యక్తిగతంగా సమాజం లో మంచి పేరు లభిస్తుందని న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఎక్కువ సంఖ్యలో కేసు లు రాజీ అయ్యే విధంగా న్యాయ వాదులు, పోలీస్ అధికారులు విశేషంగా కృషి చేయాలని న్యాయ మూర్తులు కోరారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ కార్యదర్శి రమణారెడ్డి, న్యాయ వాదులు కాల్వ శ్రీనివాస రా వు, సుంకరి ప్రదీప్తి, శృతి, శమీనా, సైదా హుస్సేన్, రామ లక్ష్మారెడ్డి, వెంక టేష్ నాయక్, చందు, సతీష్, వీరు, మహేష్, అడవి రాముడు, రామినేని వెంకటేష్, బ్రహ్మాచారి, మీసాల అంజయ్య, నాగపాష, హుజూర్ నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు, ఎస్సైలు నరేష్, ప్రవీణ్, సైదిరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, పరమేష్, నవీన్, కోటేష్, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సు శీల, పారాలీగల్‌వాలంటీర్లుతదితరులు పాల్గొన్నారు.



# పిట్టలగుడెం బడికి పంపితే..

# ఐదేళ్లు ఇంటి పన్ను ఫ్రీ!

### సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి సంచలన ప్రకటన

### ప్రభుత్వ పథకాల్లోనూ ఆ కుటుంబాలకే తొలి ప్రాధాన్యం

### సొంత నిధులతో పన్ను చెల్లిస్తానని హామీ



**గుర్రంపోడు , జూన్ 15 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గుర్రంపోడ్ మండలం పిట్టలగుడెం గ్రామ సర్పంచ్ సరికొత్త నిర్ణయంతో ముందుకొచ్చారు. ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించే తల్లిదండ్రులకు ఊహించని బంపర్ ఆఫర్ ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఘనంగాపాఠశాలపునఃప్రారంభంపిట్టలగుడెం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన విద్యా సంవత్సరం పునఃప్రారంభోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి, వార్డు సభ్యులు, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలను ప్రారంభించారు. అనంతరం పాఠశాల అభివృద్ధిపై గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సొంత డబ్బులతో ఇంటి పన్ను చెల్లింపుఈ సమావేశంలో సర్పంచ్ సునీత జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించారు. ఇదే తరుణంలో ఆమె ఒక కీలకమైన సంచలన నిర్ణయాన్ని ప్రకటించారు. "గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎవరైతే తమ పిల్లలను చదివిస్తారో, ఆ విద్యార్థుల కుటుంబాలకు సంబంధించిన ఇంటి పన్నును ఐదు సంవత్సరాల పాటు తన సొంత డబ్బులతో స్వయంగా చెల్లిస్తానని" సర్పంచ్ బహిరంగంగా హామీ ఇచ్చారు. దీనితో పాటు, ప్రభుత్వ బడికి పిల్లలను పంపే పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కూడా మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని స్పష్టం చేశారు.

# ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం

### కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్లకు దిశానిర్దేశం







**భువనగిరి, జూన్ 15 (జనంసాక్షి):** భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లకు ) ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ంఎఅఅ అబ్జర్వర్ సచిన్ సావత్, డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరుగా నమోదు కావడం, ఇప్పటికే నమోదైన ఓటర్ల వివరాలు సక్రమంగా ఉండేలా చూడడం అత్యంత ముఖ్యమని తెలిపారు. అర్హులైన ఓటర్లు జాబితా నుంచి తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఃఒంలకు సూచించారు. ప్రజాస్వామ్యం బలపడాలంటే పారదర్శకమైన, ఖచ్చితమైన, సమగ్ర ఓటరు జాబితా అవసరమని పేర్కొంటూ, ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రభుత్వం ప్రత్యేక సమగ్ర సవరణ ఎరుతో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ముస్లిం మైనార్టీలు, ఇతర వర్గాలకు చెందిన ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఃఒంలు మరింత అప్రమత్తంగా వ్యవహరించి, ఒక్క అర్హత కలిగిన ఓటు కూడా జాబితా నుంచి గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి గ్రామం, వార్డు, బూత్ స్థాయిలో ఓటరు జాబితాలపై సమగ్ర పరిశీలన చేపట్టి, ప్రజాస్వామ్య పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.



# హాలియాలో జరిగే డిజిటల్ సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పిలుపు



**గుర్రంపోడు జూన్ 15 (జనంసాక్షి)**

గుర్రంపోడు: బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా హాలియాలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్‌లో మంగళవారం మధ్యాహ్నం 2:00 గంటలకు డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి గుర్రంపోడు మండలం నుండి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాలియాలో జరిగే ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు శ్రీ గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, శాసనమండలి సభ్యులు శ్రీ మంకెన కోటి రెడ్డి, మాజీ శాసనసభ్యులు శ్రీ నోముల భగత్ కుమార్, మరియు శ్రీ బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గుర్రంపోడు మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచులు, వార్డు ఇంచార్జ్‌లు, బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొనాలని కోరారు. అలాగే యువజన, మహిళా, రైతు, కార్మిక విభాగాల నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు, కేసీఆర్ గారి అభిమానులు అందరూ తప్పనిసరిగా హాజరై డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పాశం గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.